# ఘనంగా అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం

కొల్లాపూర్, ఏప్రిల్ 23 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ ఆంగ్ల భాషాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు, భాష దుమయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ మానస, అధ్యాపకులు వెంకటయ్య, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

జనం న్యూస్
epaper.janamnews.co
24 Apr 2024 - 01-images-4 (17)

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషా దినోత్సవ కార్యక్రమం నిర్వహణ




జనం న్యూస్ 24 ఏప్రిల్ కొల్లాపూర్ నియోజకవర్గం ప్రతినిధి:–ఈరోజు కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఇంగ్లీషు దినోత్సవం కార్యక్రమం ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు భాష ఎంతో ఉపయోగపడుతుందని వివిధ పోటీ పరీక్షలకు ఇంగ్లీషు ఎంతో ఉపయోగపడుతుందని ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఆంగ్ల భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కె మౌనిక మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి నిత్య జీవితంలో ఆంగ్లం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. అధ్యాపకులు టి వెంకటయ్య డాక్టర్ సి రమేష్ ఎం కురుమయ్య అనిత మరియు అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# "భాష" స్వేచ్ఛ వ్యక్తికరణ కు, వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుంది...

కొల్లాపూర్, ఏప్రిల్ 23.

భాష వ్యక్తి స్వేచ్ఛ వ్యక్తి కర్ణను ఆ వ్యక్తి ప్రాంతీయ తత్వాన్ని ఇతరులకు వ్యక్తపరుస్తూ ప్రజల మధ్యన సత్ సంబంధాలను, ప్రేమ, మైత్రి, ఆప్యాయతలను ఏర్పరుస్తుందని, అలాగే భాష అనేది విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించేందుకు ఉపయుక్తము అవుతుందని కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అన్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ అధ్యక్షతన అంతర్జాతీయ ఆంగ్ల భాష దినోత్సవం మంగళవారం రోజు ఘనము గా నిర్వహించుకున్నారు.






ఇట్టి కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఇటికాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి వారి వారి తల్లిదండ్రులే మొదటి గురువులని, వారే తమ పిల్లలకు వారి మాతృ భాష తో పాటు సత్ ప్రవర్తనను, సమాజము లో తోటి మనుషులతో మెలగవలసిన సోదర,మైత్రి భావాలను బోధిస్తు నేర్పిస్తారని అన్నారు.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ మాతృభాషను, నీ దేశ గౌరవాన్ని అని ఎందరో మహనీయులు మనకు తెలియజేసారని, మాతృభాషను నేర్చుకోవడం మాట్లాడడం తో పాటు ప్రస్తుత ఆధునిక, విజ్ఞాన సమాజం లో ఆంగ్ల భాష కు గల ప్రాముఖ్యతను ఆంగ్లభాష నేర్చుకుంటే అంతర్జాతీయం గా మనము ఎక్కడకు వెళ్లినా మన గలుగుతామని రామరాజు యాదవ్ ఆంగ్లభాషకు గల ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ కే. మౌనిక మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల నిత్య జీవితం లో ఆంగ్లభాష ఎంతగా వినియోగపడుతున్నదో వివరిస్తు, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు మాతృభాషతో పాటు ఆంగ్ల భాషను కూడా నేర్చుకోవడం ద్వారా విద్యార్జన లో, ఉద్యోగ అన్వేషణలలో రాణించగలుగుతారని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు ఆంగ్లభాష ప్రాముఖ్యత గురించి విషధికరించారు.

ఈ అంతర్జాతీయ ఆంగ్లభాష దినోత్సవ కార్యక్రమం లో కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు టి. వెంకటయ్య, డాక్టర్. సి.రమేష్ కుమార్, ఎం. కురుమయ్య, స్వామి సాగర్, అనిత కళాశాల బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉపస్థితి అయ్యారు.

యస్.పి.మల్లికార్జున సాగర్,
కొల్లాపూర్ 9985085352.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



మన తెలంగాణ/ కొల్లాపూర్ : పట్టణ కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రముఖ నాటక రచయిత విలియం షేక్స్పియర్ స్మృత్యర్థం ఏప్రిల్ 23న ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డేగా వ్యవహరిస్తారన్నారు. భావ భక్తికరణకు ఆంగ్ల భాష ఉపయోగపడుతుందని తెలిపారు. అదే విధంగా ఆంగ్ల భాషకు గల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా కొల్లాపూర్ పీజి సెంటర్‌లో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ గ్రామీణ యువతకు ఆంగ్లం ఎంతో ముఖ్యం ఆంగ్లభాష మెళుకువలు ప్రతి ఒక్కరు నేర్చుకుని ప్రపంచ స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ ఉమ్మడి కార్యక్రమాలలో వివిధ డిపార్ట్‌మెంట్ల లోని అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.